RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

KKR NEWS

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, గురువారం 25-1 -2024 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 125 | పేజీలు : 4 | వెల : 5-00



4లో

**అయోధ్యలో ప్రముఖుల సందడి**



## పవన్ సమక్షంలో.. జనసేనలో చేరిన జానీ మాస్టర్

## అధికారంలోకి రాలేమనే ప్రత్యేక హోదా నినాదం

- అన్న అకృత్యాలపై షర్మిల నిలదీయాలి
- మణిపూర్ గురించి కాదు..దళితులపై దాడులపై అడగాలి
- బిజెపి అధికార ప్రతినిధి లంకా దినకర్ వ్యాఖ్య

మిగతా 2లో



## మోడీకి కేబినేట్ అభినందన

- జన్మజన్మలకు ఒక్కసారి మాత్రమే వచ్చే అవకాశం
- ఏకవాక్య తీర్మానంతో మంత్రివర్గం తీర్మానం
- అయోధ్యలో రద్దీ తగ్గేవరకు వెళ్లొద్దని మంత్రులకు మోడీ హితవు

వివరాలు 2లో



# ప్రత్యేకహోదాతోనే ఎపికి మనుగడ

- అది దక్కకుండా ఇద్దరూ పోటీ పడ్డారు
- బిజెపికి ఊడిగం చేస్తున్న నేతలతో ఎపికి నష్టం
- చంద్రబాబు, జగన్ రాజకీయాలతో ప్రత్యేకహోదా మాయం
- కాంగ్రెస్ కార్యకర్తలు ఇదే విషయం ప్రచారం చేయాలి
- కాంగ్రెస్ శ్రేణులకు పిసిసి చీఫ్ షర్మిల పిలుపు





# బిఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు

## మెదక్ సీటు కోసం కవిత పట్టు
## అంతర్గత కుమ్ములాటల్లో కెసిఆర్ కుటుంబం
## హరీష్ ప్రోద్బలంతోనే సిఎంతో ఎమ్మెల్యేల భేటీ
## బిజెపి నేత రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



**సిద్ధిపేట,జనవరి 24జర్నలిస్ట్ వార్త,**

: మెదక్ ఎంపీ సీటుకోసం కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నా యని బీజేపీ నేత, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మెదక్ నుంచి పోటీకి ఎమ్మెల్సీ కవిత పట్టుబడుతోందని అందుకే హరీష్ రావు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని చెప్పారు. మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి వద్దకు పంపించింది కూడా హరీష్ రావేనని అన్నారు. మెదక్ జిల్లాలో గెలుస్తామన్న భరోసాతోనే కవిత

- మిగతా 2లో పేజిలో



2లో

# విశాఖ ఉక్కు పరిరక్షణకు రాజీనామా

- ఆమోదించే ముందు సంప్రదించలేదు
- ఇప్పటికీ విశాఖ కోసం కట్టుబడి ఉన్నా
- సిఎం జగన్ విశాఖ ఉక్కు కోసం నిలబడగలరా
- టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు

# ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు

**సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి**

**బిఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టులపై కెటిఆర్ చురకలు**





**కరీంనగర్,జనవరి24 జర్నలిస్ట్ వార్త,**

ప్రజలను కించపరిచేలా మాట్లాడొద్దని బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలను తప్పుపట్టేలా పోస్టులు పెట్టవద్దన్నారు. ప్రజలు ఎప్పుడూ తప్పు చేయరని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ’2001 ఏప్రిల్ 27 నాడు జలదృశ్యంలో పార్టీ పుట్టిన నాడు మొదటి సమావేశం జరిగింది. ఆ నాడు ఉద్యమానికి ఊపిరిలూదింది.

. ఊపిరిపోసింది ఇదే కరీంనగర్ గడ్డ. ఎస్సారార్ కాలేజీలో ఆ నాడు 2లక్షల పైచీలుకు తెలంగాణ ప్రజలు కదిలివచ్చి.. తెలంగాణ ఉద్యమం సజీవంగా ఉంది.. తెలంగాణ నినాదం సజీవంగా.. తెలంగాణ రావాలన్న కోరిక బలంగా ఉందని దేశం మొత్తానికి చాటిచెప్పిన సందర్భం సింహగర్జన’ అన్నారు. 2001లో ఉద్యమానికి ఊపిరిపోసినా.. 2006లో మళ్లీ పునర్జన్మనిచ్చినా ఇదే కరీంనగర్ గడ్డపై ఆ నాడు 2లక్షల ఓట్ల మెజారిటీతో కేసీఆర్‌ను ఉప ఎన్నికల్లో గెలిపించింది.



# సీఎం రేవంత్ రెడ్డితో బ్రిటిష్ హైకమిషనర్ భేటీ

**మూసీ అభివృద్దిపై చర్చించిన సిఎం**



**హైదరాబాద్,జనవరి24 జర్నలిస్ట్ వార్త,**

సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్‌తో భేటీ అయ్యారు. లండన్‌లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు సీఎం అలెక్స్ ఎల్లిస్‌తో తన ఆలోచనలను పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు చెప్పారు. అదే మోడల్‌లో హైదరాబాద్‌లో మూసీ నదిని పునరుజ్జీవింప జేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి, తదితర అంశాలను ఆయనతో చర్చించారు. నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుతూ, సహజ వనరులకు విఘాతం లేకుండా మూసీ నదిని అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. కాగా, రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, ఎకో టూరిజానికి తమ సహకారం ఉంటుందని ఎల్లిస్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, డిప్యూటీ హై కమిషనర్ గారేత్ వైన్ ఒవేన్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాలేమనే ప్రత్యేక హోదా నినాదం

అమరావతి,జనవరి24 ఏపీ రాజకీయాల్లో జరుగుతున్న మార్పులు, నాయకులు వ్యవహరిస్తున్న తీరుతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. విభజన సమయంలో జగన్మోహన్ రెడ్డి పార్లమెంట్‌లో ఉన్నారని.. ఏ విధంగా నక్కినక్కి దాక్కొని ప్లకార్డు పట్టుకున్నారని ప్రశ్నించారు. ఆరోజే అన్న విశ్వసనీయతను షర్మిల ప్రశ్నిస్తే బాగుండేదన్నారు. అధికారంలోకి ఎలాగో రాలేమని కాంగ్రెస్ మొదటి సంతకం ప్రత్యేక హోదా అంటున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయినప్పుడు షర్మిల రోడ్డుపై కూర్చొని ధర్నా చేశారని గుర్తుచేశారు. రాజశేఖర్ రెడ్డి చనిపోతే ఆయన మరణానికి సంబంధించి కాంగ్రెస్‌పై షర్మిల అనుమానం వ్యక్తం చేశారని అన్నారు. అన్న వదిలిన బాణం ఎవరికి మేలు చేద్దామని మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. వైసీపీ పిల్ల కాంగ్రెస్ అని వ్యాఖ్యలు చేశారు. మణిపూర్‌లో గొడవలు జరిగితే దానిపై షర్మిల మాట్లాడుతున్నారని.. మరి నాలుగేళ్లుగా ఏపీలో దళితులపై దాడులు, అమరావతి మహిళలపై దాడులు జరిగితే షర్మిల ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. అన్నా చె÷-లలెలు ఇద్దరూ కూడా మోసం చేయడానికి నడుము కట్టారని విమర్శించారు. ప్రత్యేక హోదా డిమాండ్ చేసింది గతంలో బీజేపీనే అని చెప్పుకొచ్చారు. రఘురామ రాజన్ కమిటీ గతంలో బ్జడెట్ మౌలిక సదుపాయాలు ఎలా ఉండాలో మాత్రమే చెప్పిందన్నారు. వెనుకబడిన రాష్ట్రాలపై నివేదిక ఇవ్వాలని రాఘురామ రాజన్ కమిటీని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించిం దన్నారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ మాత్రమే నాడు ప్రకటన రూపంలో కాంగ్రెస్ చేసిందన్నారు. విభజన సరైన విధంగా చేయలేదని మోదీ గతంలోనే చెప్పారన్నారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ అమలు చేయాలని గత ప్రభుత్వానికి కేంద్రం సహాయం కూడా అందించిందన్నారు. ప్రజలను జగన్ సెంటిమెంట్‌తో రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారన్నారు. కేవలం రాజకీయం కోసం ప్రత్యేక హోదాను తెరపైకి తెస్తున్నారని మండిపడ్డారు. ప్రధాన మంత్రిగా చంద్రబాబు , జగన్ వచ్చినా కూడా ప్రత్యేక హోదా ఇవ్వలేరని స్పష్టం చేశారు. విశాఖ - బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. 20కి పైగా ఎంపీలను ఇస్తే జగన్ ప్రత్యేక హోదా తెస్తా అన్నారని.. అమలు కానీ హామీలు ఇచ్చి జగన్ ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్వత శ్రేణుల్లో ఉన్న రాష్టాలకు ప్రత్యేక హోదాతో సంబంధం లేకుండా కేంద్రం సహాయం అందిస్తుందన్నారు. పరిశ్రమలకు అనుకూలంగా రాష్టంలో వాతావరణం లేదన్నారు. ఏపీ అభివృద్ధి కోసం బీజేపీ బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తామని.. ప్రకాశం,

# బిఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు

(మొదటి పేజీ తరువాయి)

పట్టుదలతో ఉందని, దీనిని హరీష్ రావు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు హరీష్
రావుకు తెలియకుండానే సీఎంను కలిశారా అని రఘునందన్ ప్రశ్నించారు. వాళ్ళతో బలవంతంగా ప్రెస్ మీట్ పెట్టించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు త్వరలో మొత్తం కాంగ్రెస్ లో చేరుతారని.. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ జీరో అవుతుందని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా బీఆర్ఎస్ పార్టీ నేతలకు జ్ఞానం రాలేదన్నారు. పార్టీ మీద పెత్తనం కోసం ఒకరిపై ఒకరు ఆధిపత్య పోరు జరుపుతున్నారని విమర్శించారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని కలవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాము పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు. నియోజక అభివృద్ధి కోసం సీఎంను, మంత్రులను కలవటం తమ బాధ్యతని తెలిపారు. తాము పార్టీ మారుతున్నట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని అందుకే వివరణ ఇస్తున్నామని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని.. లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మెదక్ ఎంపీ సీటు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవడం ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆ నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న వార్త సంచలనాన్ని రేపుతోంది. ఈ క్రమంలో ఈ వ్యవహారంపై దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు స్పందిస్తూ.. బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖర్మ సిద్దాంతం ఇప్పుడు బీఆర్ఎస్‌కు అనుభవంలోకి వస్తోందని.. ఎవరు చేసుకున్నది వారికే తిరిగి వస్తుందన దానికి ఆ నలుగురు ఎమ్మెల్యేలు సీఎంను కలవడమే నిదర్శనమన్నారు. భూమి గుండ్రంగా ఉంటదని.. మనమేం చేస్తే అదే తిరిగి వస్తుందంటే ఇదే అని చెప్పుకొచ్చారు. పార్టీలను చీల్చడానికి, ఎమ్మెల్యేలను చేర్చుకో వడానికి బీఆర్ఎస్‌కు ఏడేండ్లు పడితే... కాంగ్రెస్‌కు ఏడు నెలలు కూడా పట్టడం లేదన్నారు. హరిశ్‌రావు ప్రోద్భలం లేకుండా వీరు వెళ్తారా అని బీజేపీ నేత ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో బావ బామ్మర్దులకు పడటం లేదన్నారు. కవిత మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్నట్లు వార్తలు రావడంతో జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు అలెర్ట్ అవుతున్నారన్నారు. హరీష్‌రావు ప్రోద్భలం లేకుండా వారంతా సీఎంను కలిసే అవకాశం లేదన్నారు. ప్రజలు తిరస్కరించిన తరువాత కూడా బీఆర్ఎస్ నేతల్లో మార్పు రావడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పెద్ద జీరో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రోటోకాల్ అంటే ఏమిటో తమకు నిన్నటి వరకు గుర్తు లేదా అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కనీసం అభివృద్ధికి నిధులు ఇవ్వలేదని



మండిపడ్డారు. ఈ దుష్ట సంప్రదాయం తెచ్చింది బీఆర్ఎస్ అని విరుచుకుపడ్డారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అది మూసీ, బంగాళాఖాతంలో వేసినట్లే అని అన్నారు. 2009 లో కేసీఆర్ అధ్యక్ష పీఠం గుంజుకోవడానికి జరిగిన కొట్లాట మళ్ళీ ఇప్పుడు ఆ పార్టీలో జరుగుతోందన్నారు. అధికారం కోల్పోయినా ఇంకా తాము అధికార పార్టీ అన్నట్లుగా వారు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటనడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అయితే ఇక ఎన్నికల అవసరం ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీకి ఈసారి రాష్ట్రంలో 16 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు 12 సీట్లు అనడం భ్రమ అని.. 90 సీట్లతో అధికారంలో ఉన్నప్పుడే ఆ పార్టీకి సింగిల్ డిజిట్ వచ్చిందన్నారు. ఇప్పుడు ఆ పార్టీని గల్లీలో కాంగ్రెస్ రానియదని.. ఢిల్లీలో బీజేపీ రానియదని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణకు రాజీనామా

విశాఖపట్నం,జనవరి24 టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాను స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమోదించడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ 2021, ఫిబ్రవరి 6న ఎమ్మెల్యే పదవికి గంటా రాజీనామా చేయగా ఎట్టకేలకు స్పీకర్ కార్యాలయం నుంచి మంగళవారం ఆమోదం లభించింది. ఈ విషయంపై గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను అడగకుండానే.. కుట్ర కోణంతో రాజీనామాను ఆమోదించారని ఫైర్ అయ్యారు. పవిత్రమైన ఆశయం కోసం 2021 ఫిబ్రవరి 12న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానన్నారు. స్వయంగా స్పీకర్‌ను కలసి రాజీనామా లేఖను సమర్పించానని.. వ్యక్తిగతంగా కలిసి మాట్లాడినట్లు తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు. రాజీనామా తరువాత స్పీకర్‌ను ఎన్నిసార్లు కలిసినా రాజీనామాను ఆమోదించ లేదన్నారు. రాజీనామా లేఖను కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచారని... ఇప్పుడు కుట్ర కోణంతో ఆమోదించారని మండిపడ్డారు. తనను అడగకుండా రాజీనామాను ఆమోదించారన్నారు. తాము చేసిన పోరాటానికి అప్పటి ఉత్తరాంధ్ర వైసీపీ ఇంచార్జి విజయసాయిరెడ్డి, వైసీపీ నాయకులు మద్దతు తెలిపి పోరాటం చేసి ఉంటే కేంద్రం స్టీల్ ప్లాంట్‌పై ఆలోచన చేసేదేమో అని చెప్పుకొచ్చారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమంపై సీఎం జగన్ కన్నెత్తి చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ విశాఖ పర్యటనకు అనేక సార్లు వచ్చినప్పటికీ దీక్షా శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలపలేదన్నారు. సీఎం జగన్ కేంద్రం వద్ద మెడలు వంచుతు న్నారని... మోదీకి మసాజ్ చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తన కేసుల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో తన రాజీనామాను నిబంధనలకు విరుద్ధంగా ఆమోదించారన్నారు. తాను చేసిన రాజీనామాకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే పదవులు కాదు స్టీల్ ప్లాంట్ కోసం ఏ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ విషయంలో సీఎం జగన్‌కు కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు.

## కాంగ్రెస్‌తో పొత్తుకు టీఎంసీ చెల్లు. అసలు కారణాలేంటి?

కోల్‌కతా: రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం ప్రకటించారు. సీట్ల పంపకంలో ప్రతిపాదనలన్నింటినీ కాంగ్రెస్ తిరస్కరించిందని పేర్కొన్న దీది..బెంగాల్‌లోని 42 స్థానాల్లో తృణమూల్ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర పశ్చిమ బెంగాల్‌లోకి ప్రవేశించడానికి ఒక రోజు ముందు ఈ ప్రకటన వచ్చింది. దీంతో కొద్దిరోజులుగా మమతా బెనర్జీ, కాంగ్రెస్ మధ్య స్నేహం బీటలు వారినట్లయింది.

పరస్పర ఆరోపణలు..

అయితే.. రాష్ట్రంలో కాంగ్రెస్, తృణమూల్ మధ్య విభేదం ఇదే మొదటిసారి కాదు. గత రెండు నెలలుగా జరుగుతున్న పరస్పర ఆరోపణల తర్వాత మమతా బెనర్జీ నుంచి నేడు ఈ ప్రకటన వచ్చింది. ఇండియా కూటమితో సీట్ల పంపకంపై విభేదాలు అప్పుడప్పుడు బహిరంగంగానే బయటకొచ్చాయి.


# అయోధ్య విజయంతో మోడీకి కేబినేట్ అభినందన

న్యూఢిల్లీ,జనవరి24:అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అభినందిస్తూ కేంద్ర క్యాబినెట్ బుధవారంనాడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. మోదీని ప్రశంసలతో ముంచెత్తింది. రామమందిర నిర్మాణం జన్మకొకసారి వచ్చే అవకాశం కాదని, జన్మజన్మలకు ఒకసారి వచ్చే అవకాశం అని పేర్కొంది. శతాబ్దాలుగా అయోధ్యలో రామాలయ నిర్మాణం జరగాలన్న ప్రజల ఆకాంక్షలను మోదీ నెరవేర్చారని ఆ తీర్మానం కొనియాడింది.
క్యాబినెట్ సమావేశంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తన మంత్రివర్గ సహచరుల తరఫున మోదీని అభినందిస్తూ తీర్మానాన్ని చదవి వినిపించారు. బుధవారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశం ఒక చారిత్రక సమావేశమని ఆయన పేర్కొన్నారు. దేశంలో క్యాబినెట్ సిస్టం మొదలైనప్పటి నుంచి ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో అయోధ్యలో విజయవంతంగా రామాలయ నిర్మాణం జరగడం, ప్రాణప్రతిష్ఠ నిర్వహించడం చరిత్రలోనే ప్రముఖంగా నిలిచిపోతుందని అన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, దేశ ఆత్మ 'ప్రాణప్రతిష్ఠ' 2024 జనవరి 22న జరిగిందని రాజ్‌నాథ్ అభివర్ణించారు. మోదీకి అభినందనలు తెలుపుతూ క్యాబినెట్ ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు సమావేశానంతరం కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. ఇదిలావుంటే అయోధ్యలో బాలక్ రామ్ దర్శనం కోసం లక్షలాది భక్తులు తరలి వస్తుండటంతో ఏర్పడిన రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన మంత్రివర్గ సహచరులకు తగిన సూచనలు ఇచ్చారు. రామాలయం పర్యటనలను ప్రస్తుతానికి వాయిదా వేసుకోవాలని కోరారు. మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆయన ఈ మేరకు సలహా ఇచ్చారు. అయోధ్య రామాలయం వద్ద రద్దీ ఎక్కువగా ఉండటంతో వీవీఐపీలు, వీఐపీల పర్యటన వల్ల భక్తులకు ఇబ్బందులు కలిగే అవకాశాలున్నాయని మోదీ అభిప్రాయపడినట్టు తెలుస్తోంది. మంత్రులు తమ పర్యటనలను మార్చికి వాయిదా వేసుకోవాలని, అప్పుడైతే సజావుగా రామయ్యను దర్శించుకోవచ్చని, చక్కటి దర్శనానుభూతిని పొందవచ్చని ప్రధాని సూచించారు.

# ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు

(మొదటి పేజీ (తరువాయి)

మళ్లీ దేశానికి బలంగా తెలంగాణ కావాలని చెప్పింది కరీంనగర్ గడ్డ గొప్పతనమే. 2009లో ఆశలు లేవు.. అయిపోయింది టీఆర్ఎస్ పరిస్థితి.. 45 సీట్లలో పోటీ చేస్తే పది సీట్లే గెలిచింది.. అయిపోయింది కేసీఆర్, టీఆర్ఎస్ పని.. తెలంగాణ రాష్ట్రం ఇక రాదు అనే పరిస్థితుల్లో మరోసారి అక్కున చేర్చుకొని గుండెల్లో పెట్టుకొని 2009 నవంబర్ 29న అల్గునూర్‌లో అగ్గి అంటించింది ఇదే కరీంనగర్ గడ్డ అనేమాట మీ అందరికీ గుర్తు చేస్తున్నాను. కరీంనగర్ నిరాహార దీక్షలో అల్గునూర్‌లో ఆయన అరెస్టు కాగానే తెలంగాణ అంతా అగ్గి అంటుకున్న విషయం మీ అందరికీ తెలుసు. మొన్న జరిగిన ఎన్నిక డిసెంబర్ 3న వచ్చిన ఫలితం.. హతాశయులయ్యే పరిస్థితి కాదు. ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునేంత బాధాకరమైన ఫలితం కాదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా భావోద్వేగంతో ఉంటరు. ఉద్యమ పార్టీగా.. ఉద్యమంలో మొదటి నుంచి ఉన్న తమ్ముళ్లు.. తర్వాత వచ్చిన తమ్ముళ్లకు తెలంగాణతో, కేసీఆర్, పార్టీతో భావోద్వేగపూరిత అనుబంధం ఉంటుంది. కొందరిని చూసిన ప్రజలను మోసం చేసిన



నాయకులను చూశాం కానీ.. నాయకులను మోసం చేసిన ప్రజలను చూడలేదు అని కొందరు పోస్టులు పెట్టారు. నేను మిమ్మల్ని చేతులెత్తి వేడుకుంటున్నా.. ఇలాంటి భావోద్వేగపూరిత మాటలు ప్రజలను కించపరిచేలా మాట్లాడడం సరికాదు. ఎందుకంటే అదే ప్రజలు మనకు అండగా నిలబడ్డరు. అదే ప్రజలు తెలంగాణ ఉద్యమంలో ఏం లేని నాడు.. 2001లో కేసీఆర్ బయలుదేరిన నాడు.. మజిల్ పవర్ లేదు.. మనీ పవర్ లేదు. మీడియా పవర్ లేదు. ప్రత్యర్థులకు కొదవ లేదు. ఏం లేనినాడు కూడా కేసీఆర్‌ను ఎత్తిన పెట్టుకున్నది.. గుండెల్లో పెట్టుకున్నది అదే ప్రజలు.. నడిపించింది అదే ప్రజలని మరిచిపోవద్దు. ఒక్కసారి 1.85శాతం తేడాతో మనపై చిన్నపాలి అలకచూపెడితే దానికి ప్రజలను నిందించడం సోషల్ మీడియాలో మంచిది కాదు. ఇలాంటి పనులు చేయొద్దు' అంటూ సూచించారు.
తెలంగాణ ప్రజల మనసు మళ్లీ తిరిగి ఎట్ల గెలుచుకుందాం.. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఎట్లా జెండా పాతుదాం.. మళ్లీ ఎట్ల గులాబీ జెండా ఎగురవేద్దామనే దిశగా ఆలోచిద్దాం పొరపాటున కూడా ప్రజలను నిందించే విధంగా, ప్రజల తీర్పును అవమానించేలా మాట్లాడొద్దు. గెలుపుతోని పొంగిపోవద్దు.. ఓడిపోతే కుంగిపోవద్దని మన నాయకుడు కేసీఆర్ చెబుతారు. ఉద్యమం ప్రారంభమైన కొత్తలో రసమయి బాలకిషన్, గోరెటి వెంకన్న, వరంగల్ శీనులాంటి వారితో కూర్చొని పాటలు రాసేది. కేసీఆర్ ఆ నాడే పిడికిలి బిగించి.. కవులు, కళాకారులతో పాటలు రాయించి.. స్వయంగా కూర్చోని ఈ పాటలకు మెరుగులుదిద్దిన పరిస్థితి' అని కేటీఆర్ గుర్తు చేశారు.

# పవన్ సమక్షంలో.. జనసేనలో చేరిన జానీ మాస్టర్



లసీటు ఖరారు చేసుకుంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను వైఎస్ఆర్ సీపీ పార్టీ భారీగా మారుస్తోంది. టికెట్ రానీ వారు ఇతర పార్టీల్లోకి వెళుతున్నారు. ఆ జాబితాలో సీనియర్ నేత, గూడూరు వైసీపీ ఎమ్మెల్యే వరప్రసాద్ చేరారు. గూడూరు వైసీపీ టికెట్‌ను మేరీగ మురళికి కేటాయించారు. దాంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో బుధవారం నాడు వరప్రసాద్ భేటీ అయ్యారు. పార్టీలో చేరే అంశంపై చర్చించారు. తిరుపతి నుంచి లోక్ సభకు పోటీ చేయాలని వరప్రసాద్ భావిస్తున్నారు. పవన్ కల్యాణ్‌తో కొణతాల రామకృష్ణ సమావేశం అయ్యారు. జనసేనలో చేరాలని కొణతాల నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అనకాపల్లి లోక్ సభ స్థానానికి జనసేన పార్టీ నుంచి పోటీ చేయాలని అనుకున్నారు. నేతల చేరికతో సెగ్మెంట్ల వారీగా పవన్ కల్యాణ్ సమీక్ష చేస్తున్నారు. 35 సెగ్మెంట్లకు సంబంధించిన సమీక్ష చేశారు. ప్రధానంగా ఉభయ గోదావరి, ఉత్తరాంధ్రలోని సీట్ల ఖరారు చేయాలని పవన్ కల్యాణ్ దృష్టిసారించారు.
వచ్చే ఎన్నికల్లో ప్రచారంపై పవన్ కల్యాణ్ నటుడు పృథ్వీ, జానీ మాస్టర్‌తో
చర్చించారు. తాజాగా ప్రముఖ సినీ నృత్య దర్శకుడు షేక్ జానీ మాస్టర్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. బుధవారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన చేరారు. పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్‌తో పొత్తుకు టీఎంసీ చెల్లు.. అసలు కారణాలేంటి?

కోల్‌కతా: రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం ప్రకటించారు. సీట్ల పంపకంలో ప్రతిపాదనలన్నింటినీ కాంగ్రెస్ తిరస్కరించిందని పేర్కొన్న దీది..
బెంగాల్‌లోని 42 స్థానాల్లో తృణమూల్ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర పశ్చిమ బెంగాల్‌లోకి ప్రవేశించడానికి ఒక రోజు ముందు ఈ ప్రకటన వచ్చింది. దీంతో కొద్దిరోజులుగా మమతా బెనర్జీ, కాంగ్రెస్ మధ్య స్నేహం బీటలు వారినట్లయింది.

# ప్రత్యేకహోదాతోనే ఎపికి మనుగడ

విశాఖపట్టణం,జనవరి24): ప్రత్యేక హోదా సాధిస్తేనే ఎపికి మనుగడ ఉంటుందని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఇది కాంగ్రెస్ వల్ల మాత్రమే సాధ్యం కాగలదని అన్నారు. ఈ మేరకు గతంలో పదేళ్లపాటు పాలన చేసిన చంద్రబాబు, వైఎస్జగన్ పాలకుల తీరుపై షర్మిల స్వరం పెంచారు.
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన షర్మిల జిల్లాల్లో పర్యటిస్తున్నారు. బుధవారం విశాఖ జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె దస్పల్ల హోటల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. షర్మిల సమక్షంలో ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన షర్మిల తన అన్న సీఎం జగన్మోహన్ రెడ్డిపై సెటైర్లు వేశారు. మూడు రోజుల కిందట సీఎం జగన్ పై విమర్శలు చేస్తూ జగన్ రెడ్డి అని సంబోధించిన షర్మిలను.. ఆమె బంధువు వైవీ సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖలో మాట్లాడిన షర్మిల.. జగనన్న గారు అని సంబోధిస్తూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ఇద్దరి కారణంగానే ప్రత్యేక హోదా దక్కలేదన్నారు. వీరు బిజెపికి లొంగిపోయి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార వైఎస్ఆర్ సీపీతోపాటు తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీపై విమర్శలు గుప్పించారు. ఏపీలో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో వైసీపీ, టీడీపీ కుమ్మక్కయ్యాయని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు వి కనిపించే పొత్తులు అని, వైసీపీ అధినేత సీఎం జగన్‌వి కనిపించని పొత్తులు అని విరుచుకు పడ్డారు. విశాఖపట్టణం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ఏపీ సీఎం జగన్‌పై షర్మిల మరోసారి విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల్లో తమ పార్టీ ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పారని
షర్మిల గుర్తుచేశారు. దాంతో ప్రజలు 22 మంది ఎంపీలను గెలిపించారని వివరించారు. ప్రత్యేక హోదా ఏదీ అని అడిగారు. లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ ఎంపీలు గెలిచిన వెంటనే సీఎం జగన్ ఆ విషయం మరచి పోయారని మండిపడ్డారు. రాష్ట్రానికి హోదా కోసం ఒక్కరోజు కూడా ఉద్యమించ లేదని స్పష్టంచేశారు. ఉత్తరాంధ్రను వైసీపీ, తెలుగుదేశం పార్టీ రెండు మోసం చేశాయని వివరించారు. ఉత్తరాంధ్రలో ఉన్న కంపెనీలను ప్రైవేట్‌కి అప్పగిస్తున్నారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. గంగవరం పోర్టును అదానీకి తక్కువ ధరకు విక్రయించారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ఇందిరమ్మ హయాంలో ఏర్పడిందని గుర్తుచేశారు. వైఎస్సార్ హయాంలో 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగిందని పేర్కొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**అనుమతులు లేకుండా రవాణ చేయడం చట్టరీత్య నేరం**

**– ఐనవోలు ఎస్సై జి అనిల్ కుమార్**



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేయడం చట్టరీత్య నేరమని ఐనవోలు ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఐనవోలు మండలం నందనం ఆకేరు వాగు నుండి అక్రమంగా రవాణా చేస్తున్న 9 ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇప్పటికైనా సంవత్సరాల తరబడి అక్రమంగా చేస్తున్న రవాణా నిలిపివేయాలని సూచించారు. పోలీస్ ఆదేశాలను అతిక్రమించి ఎవరూ ప్రయత్నించినా చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ హెచ్చరిక పాటిస్తూ అక్రమ ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా ఒక్కసారిగా అక్రమార్కులు నిలిపివేసే అవకాశం ఉంటుందా వేచి చూడాల్సిందే మరి..

# తప్పుడు విమర్శలు మానుకోవాలి

**– మేడారం జాతర పనులు నాణ్యతతో జరుగుతున్నాయి**
**– ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్**



వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మేడారం జాతర పనులు పరిశీలిస్తూ ప్రకటనలు ఇస్తున్న పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కపై విమర్శచేయడం సిగ్గుచేటని బుధవారం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్ అన్నారు. ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి చేసిన విమర్శపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఆసియాలోనే సమ్మక్క సారలమ్మ జాతర అతి పెద్ద జాతర అన్నారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచిందన్నారు. గత ప్రభుత్వ పాలనలోనే నాసిరకం పనులు చేయించారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా చిన్నచూపు చూశారని అభిప్రాయపడ్డారు. మంత్రి సీతక్క పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ, జాతర పనులపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జాతరకు తరలివచ్చే భక్తులకు ఏ చిన్న పొరపాటు ఎదురవకుండా జాగ్రత్తలపై అధికారులకు, ఆలయ నిర్వాహకులకు ఆదేశాలు ఇస్తున్నారు. జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి, ఎప్పటికప్పుడు జాతర ఏర్పాట్లు గమనిస్తున్న మంత్రిపై విమర్శలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని హెచ్చరించారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన అరూరి



వరంగల్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ 55 వ, డివిజన్ భీమారం గ్రామానికి చెందిన చింతల సారయ్య తల్లి ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆమె దశ దినకర్మ కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరైనారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట స్థానిక డివిజన్ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**– ఆటో డ్రైవర్లతో అవగాహన సదస్సు**



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వాహనదారులు రవాణా శాఖ అధికారులు సూచించే రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత అన్నారు. బుధవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆటో స్టాండ్ వద్ద రోడ్డు భద్రతా నియమావలిపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలించకూడదన్నారు. ప్రతి ఒక్క డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. సరైన వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. మద్యం సేవించి, రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం, జరిమానా విధించడం, జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. అదేవిదంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారు ఇతర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలని సూచించారు. ఈ నెల 15వ, తేదీ నుండి ఫిబ్రవరి 14 వరకు రాష్ట్ర రవాణా ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

# జిల్లా ఉత్తమ క్రీడాకారిణిగా గొర్రెకుంట విద్యార్థి



వరంగల్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఉత్తమ క్రీడాకారిణిగా గొర్రెకుంట విద్యార్థిని ఎంపిక చేశారు. వరంగల్ జిల్లా 15వ, డివిజన్ గొర్రెకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బొంగు నందిని వరంగల్ జిల్లా ఉత్తమ క్రీడాకారిణిగా జిల్లా అధికారులు ఎంపికచేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి బి.శారద, జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి, జిల్లా యువజన క్రీడా అధికారి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారిణి బి.నందిని జిల్లా ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తింపు పొందిన సందర్భంగా గొర్రెకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. జ్యోతిర్మయి, పి.ఇ.టి.జె. రఘువీర్, ఉపాధ్యాయులు అభినందించారు.

# అధికారం ఉన్నప్పుడు పొంగిపోలేదు

**– ఓటమి కారణంగా కృంగిపోవద్దు**

**– వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**



వరంగల్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ హంటర్ రోడ్డులోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాల యంలో గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ అధ్యక్షులు అక్కేన పల్లి స్పందన్ అధ్వర్యం లో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి, నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను నమ్మించి గద్దెనెక్కిందన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోయింది లేదు, ప్రజల తీర్పును స్వీకరిస్తూ ఓడిపోయామని కృంగిపోయేది లేదని వ్యాఖ్యానించారు. ఐనప్పటికీ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరడుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధులను రద్దు చేయాలని చూస్తుందన్నారు. రోడ్లు, భవనాల వంటి ప్రజా ప్రయోజన, మౌలిక వసతుల కోసం కేటాయించిన నిధులను రద్దు చేయొద్దని సూచించారు. ఓటమి కారణంగా కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దు అన్నివేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యలపై పోరాటం చేద్దామని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడమే ప్రథమ కర్తవ్యమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో గులాబీ జెండా ఎగరవేసేలా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ అరుణ విక్టర్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు రాణి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు హనుమన్ రెడ్డి, రవి, పిఎసిఎస్ డైరెక్టర్ షణ్ముఖ రెడ్డి, నాయకులు రాములు, వెంకట్ రెడ్డి, జగపతి, బాబు, జయశంకర్, క్రాంతి, జీవంత్ రెడ్డి, సారయ్య, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంపాడ్ జాతర ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్





వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఫిబ్రవరి నెలలో జరగబోయే అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పరిశీలించారు. అగ్రంపాడ్ చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ కు ఆలయ అధికారులు, పూజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరకు సంబందిత పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించి, వాహన పార్కింగ్, క్యూలైన్లు, పోలీస్ సిబ్బంది వసతులు, కంట్రోల్ రూం ఏర్పాట్లపై సంబందిత అధికారులను విచారించారు. అనంతరంగుడెప్పాడు క్రాస్ రోడ్డుని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. జరగబోయే మేడారం జాతర పురస్కరించుకొని గుడెప్పాడు మీదుగా ప్రయాణించే వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్ కు సలహాలను, సూచనలు అందజేశారు.

## ఆత్మకూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

పోలీస్ స్టేషన్ వచ్చే భాదితులు అందజేసే పిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి, బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రిసెప్షన్, కమాండ్ కంట్రోల్ రూం,

స్టేషన్ లోని వివిధ విభాగాల్లో అధికారులు, సిబ్బంది పనితీరును పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. అనంతరం స్టేషన్ అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ తనిఖీల్లో ట్రైనీ ఐ.పి. ఎస్ శుభం నాగ్, ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ రవిరాజ్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఏకగ్రీవంగా ఎన్నిక



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాయపర్తి మండలం తీర్మాలాయపల్లి గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆటో యూనియన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులు గా మేరుగు రంజిత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా వశపాక కుమార్ మాదిగ, కార్యదర్శిగా వశపాక హరీష్, సభ్యులు చెలోజు నాగయ్య, అడెపు నరసింహరాములు, వశపాక కొమురయ్య, బరిగల యాకయ్య, ముద్రబొయిన వెంకన్న, గాజు శ్రీను, వశపాక విక్రమ్, బి. రమేష్, పి. సంతోష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన యూనియన్ సభ్యులు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి కేవలం ఆటోను నమ్ముకుని కుటుంబాల పోషణే లక్ష్యంగా పనిచేసే ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉంటూ సభ్యులు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తూ, పనిచేస్తామని హామీ ఇచ్చారు. యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బమ్మెర ఆలేటి ఎల్లమ్మ హుండీ లెక్కింపు



పాలకుర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలోని బుధవారం ఆలేటి ఎల్లమ్మ హుండీ ఆదాయం లెక్కించారు. గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం తెలిపిన వివరాల ప్రకారం జాతరకు వేలం పాట ద్వారా 1,23 లక్షల రూపాయలు, పట్నాలు రూపంలో 59 వేల రూపాయలు, పుట్టు వెంట్రుకలు కౌంటర్ ద్వారా 6,500 రూపాయలు హుండీ లెక్కింపు ద్వారా 2 లక్షల 6 వేల 14 రూపాయలు మొత్తం 3, 89, 114 రూపాయల ఆదాయం వచ్చినట్లు తెలిపారు

# ఓదార్పులకు దూరంగా జగన్

అమరావతి,జనవరి24
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు
ఇప్పుడు కనిపించడం లేదు. తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. ఇప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడం లేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు.
అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. ఇప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ న ఓరు మెదపలేదు. ఇప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఎంపిలు, ఎమ్మెల్యేలు తమ టిక్కెట్ల విషయంలో ఆందోళన చెందుతున్నా వారికి



ఊరట దక్కడం లేదు. వారు కలసి తమ గోడు చెప్పుకుందామనుకున్నా..వారికి ఓదార్పు దక్కడం లేదు. ఆందోళన చేసిచేసి అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించాలరనే చెప్పాలి. మొత్తంగా నాలుగున్నరేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చడం లేదు. ఇందుకు తాజాగా ఉద్యోగుల ఆందోళనను కూడా చూడవచ్చు. అమరావతి విషయంలో జగన్ ధోరణి ఇందుకు విరుద్ధంగా ఉంది. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా అనలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. రైతులను చంద్రబాబు పెయిడ్ ఆర్టిస్టులుగా గుర్తించడం వల్లనే ఈ సమస్య వచ్చింది. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగిస్తున్నది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేవాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడా లని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడు తున్నారు. జరుగుతున్న వ్యవహారమంతా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుపై కోపంతో అన్నది స్పష్టంగా తెలుసుకోవచ్చు. మొత్తంగా ఏపీలో రాజధాని మార్పుపై ఆందోళనలు జరిగినా.. ఏమీ చేయలేక పోయారన్న ధీమాలో సిఎం జగన్ ఉన్నారు. రాజధానిని మార్చడాన్ని సిఎం జగన్ చాలా సులువైన విషయంగా పరిగణించారు. అందుకే తాజాగా అంగన్‌వాడీలు కూడా డీలాపడేలా చేస్తున్నారు.

## ఇక ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేయను

25 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నాను
ఇదే విషయం సిఎం జగన్‌తోనూ చెప్పా
ఆయన మాత్రం పోటీచేయాలంటున్నారు
మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు

శ్రీకాకుళం,జనవరి24: వచ్చే ఎన్నికల్లో తనకు పోటీ చేసే ఆలోచన లేదని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇప్పిలి ఆసరా ఉత్సవాల్లో ఆయన పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను తప్పకుండా పోటీ చేయాలనే సీఎం జగన్ కోరుతున్నారని తెలిపారు. పార్టీ వ్యవహారాలు చూసుకుంటానని సీఎంతో చెప్పగా.. అందుకు ఆయన ఒప్పుకోవడం లేదని అన్నారు. తాను పోటీ చేయడంపై ఇంకా సీఎం జగన్ కు స్పష్టత ఇవ్వలేదని స్పష్టం చేశారు. 25 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న తనకు మరోసారి బరిలో నిలవాలనే ఆలోచన లేనట్లు చెప్పారు. 'వచ్చే ఎన్నికల్లో పోటీపై నేను ఇంకా సీఎం జగన్ కు స్పష్టత ఇవ్వలేదు. 33 ఏళ్లకే మంత్రినయ్యాను. ప్రజలంతా తాను పోటీ చేయాలని చెబితే అదే విషయం సీఎంకు తెలియజేస్తా. ఆయన నిర్ణయం మేరకు నడుచుకుంటానని ధర్మాన స్పష్టం చేశారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇలా తన పోటీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీపై మంత్రి చేసి కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన లేదని అన్నారు. 25 ఏళ్ళు ఎమ్మెల్యేగా పనిచేశానని.. ఇప్పుడు రెస్ట్ తీసుకుంటానని సీఎం జగన్‌కు చెప్పినట్లు తెలిపారు. రాజకీయాల్లో విసిగి పోయానన్నారు. పార్టీ కోసం తప్పకుండా పోటీ చేయాలని సీఎం జగన్ కోరుతున్నారని.. అయితే పార్టీ వ్యవహారాలు చూసుకుంటానని సీఎంకు చెప్పానన్నారు. అయితే అందుకు ముఖ్యమంత్రి ఒప్పుకోవడం లేదన్నారు. తన పోటీపై సీఎం జగన్‌కు ఇంకా స్పష్టత ఇవ్వలేదన్నారు. కు నచ్చితే పోటీ చేస్తా...లేకపోతే తప్పుకుంటాను. 33 ఏళ్లకే మంత్రిని అయ్యాను. ప్రజలు ఏమి కోరుకుంటే అదే చేస్తా...ప్రజలు వద్దనుకుంటే పోటీ చేయనని అంటూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీపై ధర్మాన అభిప్రాయంపై వైసీపీ నేతలు విస్మయం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. చివరకు పోటీకి సంబంధించి ధర్మాన ఎలాంటి నిర్ణయం

## ఇండియా కూటమిలో లుకలుకలు

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరి పోటీ
బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

కోల్‌కతా,జనవరి24 పశ్చిమ బంగా ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీచేసే ప్రసక్తి లేదన్నారు. బెంగాల్లో బిజెపిని ఓడించాలంటే తాను ఒంటరి పోరాటం చేయడమే మంచిదని నిర్ణయించానని అన్నారు. అందుకే ఈ సారి జరగబోయే లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 42 సీట్లకు సంబంధించి కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే పొత్తుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ తో కలిసి కాకుండా ఈ సారికి ఒంటరిగానే ఎన్నికల బరిలో పోరాడతామని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి తనకు సమాచారం లేదని
మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కాగా.. మమతా బెనర్జీపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె అవకాశవాది అని విమర్శించారు. దీదీ సహకారం లేకుండానే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని ఆయన కోరారు. అధిర్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో గందరగోళం నెలకొంది. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ కేవలం రెండు సీట్లు మాత్రమే ఆఫర్ చేశారని, సీట్ల కోసం కాంగ్రెస్ వెంపర్లాడదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఇప్పటికైనా ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా చూడాలి

రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ



%హైదరాబాద్: భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) భూసేకరణపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో భారత్ మాల ప్రాజెక్టులో భాగంగా నిర్మించే రోడ్లకు భూసేకరణ ప్రక్రియను చేపట్టాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణ కోసం నాయ్‌కు 50 శాతం నిధులు ఇవ్వాలన్నారు. గతంలో ఇవే అంశాలకు సంబంధించి భారాస ప్రభుత్వానికి లేఖలు రాసినా స్పందించలేదన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## మింట్ కాంపౌడ్ ప్రెస్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్,జనవరి24: సచివాలయం వెనక ఉన్న నగరంలోని మింట్ కాంపౌండ్‌లో గల ప్రభుత్వ పుస్తక ముద్రణా కార్యాలయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బుధవారం తెల్లవారుజామున కార్యాలయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పుస్తకాలు ముద్రించే యంత్రాలు, పలు పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో రావడంతో మంటలు త్వరితగతిన అదుపులోకి వచ్చాయి. అయితే కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ అగ్నిప్రమాదం జరిగి ఉంటుందని అగ్నిమాపక శాఖ అధికారులు అనుమానిస్తున్నారు.

## హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్,జనవరి24 హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు చేపట్టడం కలకలం రేపుతున్నది. బుధవారం హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శివ బాలకృష్ణపై ఆదాయం మించి ఆస్తుల కేసును ఏసీబీ నమోదు చేసింది. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 20 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. అమీర్‌పేటలోని హెచ్‌ఎండీఏ కార్యాలయంలోనూ ఏసీబీ సోదాలు చేస్తోంది. శివ బాలకృష్ణ ఇళ్లు, బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది.

## హామీల అమలుకు కదులుతున్న సర్కార్

మెగా డిఎస్సీ నిర్వహణ కోసం కసరత్తు
పార్లమెంట్ ఎన్నికల్లోపే నోటిఫికేషన్

హైదరాబాద్,జనవరి24 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఓ వైపు ఆరు గ్యారెంటీల అమలుపైనా కసరత్తు సాగుతోంది. ఇప్పటికే మూసేసిన పాఠశాలలను తెవాలని సిఎం రేవంత్ ఆదేశించారు., ఇందుకోసం మెగా డిఎస్సీ నిర్వహించాలని కూడా ఆదేశించారు. ఈక్రమంలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ముందడుగు పడింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈమేరకు పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయుల వివరాలు సేకరిస్తోంది. ఈ సంవత్సరం మొత్తం 3,800 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి వీరంతా 2021లోనే పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రిటైర్‌మెంట్ వయసును మూడేళ్లు పెంచిన నేపథ్యంలో ఇప్పటి వరకు పనిచేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి పదవీ విరమణలు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాల్సి ఉండటంతో పాఠశాల విద్యాశాఖ ఆయా గణాంకాలను సేకరించింది. గతేడాది ఆగస్టులో 5,089 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఖాళీల సంఖ్యను పెంచి 'మెగా డీఎస్సీ' చేపట్టాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే పాత నోటిఫికేషన్‌కు సుమారు మరో 5 వేల ఖాళీలను కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు దాదాపు 1,500 స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని అనుకుంటున్నారు. ఇప్పటికే పనిచేస్తున్న వారికి పదోన్నతులు తదితర వాటిపై ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం రావాల్సి ఉంది. మొత్తానికి ముఖ్యమంత్రి వద్ద మరోసారి చర్చించి తుది ఆమోదం పొందాల్సి ఉందని.. తాము అంతా సిద్ధం చేసి ఉంచామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది అత్యధికంగా హైదరాబాద్‌లో 370 మంది టీచర్లు రిటైర్ కానున్నారు. మేడ్చల్‌లో–260, ఖమ్మం–240, రంగారెడ్డి 210, సంగారెడ్డి–200, నిజామాబాద్‌లో–190 మంది ఉన్నారు. అతి తక్కువగా నారాయణపేటలో 40 మంది రిటైర్ కానున్నారు. రాష్ట్రంలో మొత్తం మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1.22 లక్షలు కాగా... ప్రస్తుతం 1.03 లక్షల మంది పనిచేస్తున్నారు. అంటే పనిచేస్తున్న వారిలో ఈ సంవత్సరం 3.7 శాతం మంది రిటైర్ కానున్నారు. మార్చి నెలాఖరులో 360 మంది పదవీ విరమణ చేయనుండగా.. జూన్‌లో అత్యధికంగా 700 మంది విశ్రాంత ఉపాధ్యాయులుగా మారనున్నారు. పదవీ విరమణ చేయనున్న మొత్తం ఉపాధ్యాయుల్లో 80 శాతానికిపైగా పురుషులే ఉన్నారు. ఇప్పుడు రిటైర్ అవుతున్నవారంతా 30 సంవత్సరాల కిత్రం నియమితులైనవారే ఉన్నారు.

## వచ్చే నెలలోనే మెగా డిఎస్సీ



యాదాద్రి భువనగిరి,జనవరి24 వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేసి టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రడ్డి అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకోసం కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అనినారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. బీఆర్‌ఎస్ నేతలు ఐదు ఆరు నెలల్లో తీహార్ జైల్లో ఉంటారని అన్నారు. కేటీఆర్ కారు సర్వీసింగ్‌కి పోయిందని అంటున్నారని కారు సర్వీసింగ్ కు కాదు ఫిట్ నెస్ అయిపోయి స్క్రాప్ కింద షెడ్డుకు పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై అక్కసుతో మాట్లాడుతున్నారని అన్నారు.

# సిఎంను ఎమ్మెల్యేలు కలిస్తే తప్పేంటి

హైదరాబాద్,జనవరి24: సిఎంగా ఉన్న వ్యక్తిని ఏ రాజకయి పార్టీకి చెందిన వారైనా కలవవచ్చు. తమ సమస్యలను ముఖ్యంగా నియోజకవర్గ సమస్యలను చర్చించవచ్చు. కానీ దౌర్భాగ్యమేమంటే అలాంటి ఓ మంచి ఆచారాన్ని తుంచేశారు. దీంతో విపక్షంలో ఉన్న ఏ పార్టీకి చెందిన వారైనా సిఎంను కలిస్తే పార్టీ మారుతారన్న ప్రచారాన్ని చేస్తున్నారు. ఇది మంచిపద్ధతి కాదు. తాజాగా నలుగురు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సిఎం రేవంత్ రెడ్డిని కలవడం ఇప్పుడు రాజకీయంగా దుమారం రేపుతోంది. అయితే సిఎం రేవంత్‌ను ఎవరైనా, ఏ పార్టీ వారైనా కలవ వచ్చని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఇది సరైన పద్ధతి కూడా. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. అలాగే తాము కలవడంపై విమర్శలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా ఖండించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవా లను పక్కన పెట్టిన బీఆర్‌ఎస్..ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగింది. లోక్ సభ ఎన్నికల్లో ఎలాగైనా రెండంకెల స్థానాలను గెలవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ తరుణంలో సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్‌ఎస్‌కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌ను తన నివాసంలో మంగళవారం కలిశారు. దీంతో వారు పార్టీ మారుతున్నారనే ప్రచారం సాగింది. సిఎంతో భేటీపై మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎమ్మెల్యేలు కూడా ఖండించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన కొత్త ప్రభాకర్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డిలు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యదపూర్వకంగా కలిశారు. సీఎంతో తమ భేటీ ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదన్న నలుగురు ఎమ్మెల్యేలు స్పష్టత ఇచ్చారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్, ప్రొటోకాల్ ఉల్లంఘన, గన్‌మెన్ల కుదింపు తదితర అంశాలపై చర్చించేం దుకు ముఖ్యమంత్రిని కలిశామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎస్‌డీఎఫ్ నిధులు అర్ధాంతరంగా ఆపేయడం వల్ల అభివృద్ధి పనులు జరగడం లేదని అన్నారు. ప్రొటోకాల్ పాటించకుండా తమను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు.ఈ అంశాలు తప్ప మరే అంశాలు తమ మధ్య చర్చకు రాలేదని వివరించారు. తమతో 30 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మంత్రి కోటిరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో దావోస్ పర్యటన ముగిచుకుని రేవంత్ హైదరాబాద్ చేరుకున్న వెంటనే ఇలా సీఎంతో భేటీ అవడం అనేక అనుమానాలకు తావిచ్చింది. అలాగే లోక్ సభ ఎన్నికల తరువాత బీఆర్‌ఎస్ ఖాళీ అవుతుందని రేవంత్ రెడ్డి కూడా సంచలన కామెంట్స్ చేశారు. దీంతో నిజంగానే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరుతారా అన్న చర్చ మొదలైంది. సునీతా లక్ష్మారెడ్డి గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇటీవల రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ మైలార్‌దేవ్‌పల్లిలోని ప్రకాశ్ గౌడ్ నివాసానికి వెళ్లిన మంత్రి ప్రభాకర్ గౌడ్.. ఆయనతో భేటీ అయ్యారు.

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

– బాలికలు లక్ష్య సాధన దిశగా పయనించాలి– పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: బాలికలు లక్ష్య సాధన దిశగా పయనించి తమ భవిష్యత్తుని దిశానిర్దేశం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ సాంకేతిక సంస్థ (ఎన్ఐటి) ఆడిటోరియంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకలు జిల్లా సంక్షేమ అధికారి కే. మధురిమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాయిని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికల లక్ష్య సాధనలో అనేక అడ్డంకులు ఎదుర్కోవాల్సిన పరిస్తితి వస్తుందన్నారు. వాటిని సవాల్ గా స్వీకరించి, అవరోధాలను అధిగమించి, అనుకున్న లక్ష్యాలను సాధించి, సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించబోయే వారికి తన జీతంలో చెరొక లక్ష రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందిస్తానని సభాముఖంగా తెలియజేశారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉన్నతమైన ఆశయాలతో చదువుకోవాలని కోరారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

బాలికలందరికి ముఖ్యంగా సమాజానికి సావిత్రిబాయి పూలే ఆదర్శనీయమన్నారు. ఎన్నో అవరోధాలను అధిగమించి, స్త్రీ విద్యకు పునాది వేసిందని తెలిపారు. తన



జీవితాన్ని ఆదర్శంగా చేసుకొని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను చదువు అనే ఆయుధంతో సాధించవచ్చని చాటిచెప్పిన యోధురాలు అన్నారు. నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువ మంది ఐఎఎస్ అధికారులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు.
అందులో తాను ఒక్కరని తెలిపారు. ప్రణాళికా బద్ధంగా చదివి ఈ స్థాయిలో ఉన్నామన్నారు. బాలికలు ఆ దిశగా కష్టపడితే తప్పకుండా ఉన్నత స్థానంలో నిలుస్తారని సూచించారు. బాలికా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా, నిరంతర వారి సంక్షేమం, రక్షణ కోసం ప్రభుత్వ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఎప్పటికప్పుడు బాలిక సాధికారత కోసం కృషి చేసినప్పుడే బాలికల జీవితాల్లో నిజమైన ఆనందం కనపడుతుందని పేర్కొన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి కే. మధురిమ

జిల్లాలోని మూడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి మండలాల, గ్రామాల్లో కమిటీలను బలోపేతం చేసి బాలల న్యాయ చట్టం మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై గ్రామీణ, పట్టణ, మండల, జిల్లా స్థాయిలో వివిధ రూపాలలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పోలీస్, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించి, బాలిక సంరక్షణ కోసం కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో కళాప్రదర్శన చేసిన వారికీ ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులతో పాటు సన్మానించారు. ఈ



కార్యక్రమంలో కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసి మెంబర్ ఈవీ శ్రీనివాస్ రావు, స్థానిక కార్పొరేటర్లు మామిడాల రాజు, మానస రాంప్రసాద్, సిడిపివో స్వరూప,

జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ డి కళ్యాణి, డీసిపివో పి. సంతోష్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సీనియర్ సహాయకులు వి. వెంకట్ రామ్, స్వర్ణ, లావణ్య, మాధవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, శిరీష, కవిత, రాజ్యలక్ష్మి, బాలసదనం సూపరింటెండెంట్ కళ్యాణి, సఖి, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడి టీచర్లు, సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల, పింగిలి ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రాజకీయ సంస్కరణలు రావాల్సిందే !

భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఒకే పార్టీలో ఉంటున్న కొందరు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో ఒక్కరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్దతి రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలవకుండా రెండు టర్మల కాలాన్ని పరిగణించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సి ఉంది. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. ముువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 75 ఏళ్ల స్వాతంత్య్రోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా పాలకుల నిర్లక్ష్యంగానే చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నా రా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మలకు మించి పనిచేయకుండా చట్టబద్ద విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సవరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ద విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాలను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ద వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. బెయిల్ మీద ఉన్న జగన్ సిఎంగా చలామిణి అవుతున్నారు. తెలంగాణలో తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు. ఇలాంటివన్నీ విచారణకు అర్హమైనవిగా ఉండాలి. ఇలాంటి అనేక విషయాలను చూస్తున్నాం కనుక రాజ్యాంగ సవరణలు అవసరం. ఇందుకు దేశవ్యాప్తంగా చర్చ చేయాలి. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. అంత్యంత ముఖ్యమైన ఇలాంటి విషయాల్లో ఎంతమేరకు సత్ఫలితాలు సాధించామో ప్రజలు,మేధావులు చర్చించు కోవాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. అలాగే కొందరే ఎల్లకాలం పాలకులుగా ఉండడంతో భారత పాలనా తీరులో మార్పు రావడంలేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నా అది కేవలం పాలకులకు మాత్రమే ఉపయోగ పడుతోంది.నిరంతరంగా ఒక్కరే ఎంపిగా, ఎమ్మెల్యేగా లేదా సిఎంలు, ప్రధానులు, మంత్రులుగా ఉండకుండా లేదా మరే ఇతర రాజకీయ పదవిలో కొనసాగే హక్కు లేకుండా రాజ్యాంగ సంస్కరణలు రావాలి. కనీసం రెండు టర్మలకు మించి ఒక వ్యక్తి ఏ పదవిలో అయినా ఉండకుండా అమెరికా తరహాలో రాజ్యాంగ సవరణ చేసుకోవాలి. అప్పుడే రాజకీయ అవినీతిని అరికట్ట వచ్చువచ్చు. ఇందుకు ప్రజల్లో బలమైన చర్చ జరగాలి. ఈ రకమైన సంస్కరణలకు జనం ఉద్యమించాలి. అప్పుడే పార్లమెంటులో చట్టం రాగలదు.

# పర్మినెంట్ ఓటర్ కార్డుకు అడుగు పడాలి

### ఆధార్ మాదిరి ప్రత్యేక ఓటర్ కార్డు రావాలి

### ఎన్నికల సంస్కరణలపై ఇసి దృష్టి సారించాలి



న్యూఢిల్లీ,జనవరి24 ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలోచించడం లేదు. ఓటరు దినోత్సవాన ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ సంస్కరణలపైనా చర్చించాలి. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలేము. ఓట్లను తొలగించారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాలను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఇకపోతే తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగతంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెంట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉంటుంది. ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు.

ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్నదానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కాని ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలో రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకలు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది. ఏటా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్షణలోనే సాగుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి. రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దుతారన్న భరోసా లేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్టు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే పక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగు తోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడు తుంది. అయితే ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగస్‌ను నివారించవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగించకుండా కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ కఠిన సంస్కరణలతో ఎన్నికల సంఘం ముందుకు సాగాల్సి ఉంది.

# కుప్పకూలిన రష్యా సైనిక విమానం..

## ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు సహా 74 మంది మృతి

మాస్కో: ఉక్రెయిన్ సరిహద్దుల్లో రష్యా (%=బంంఖు%) విమానం కుప్పకూలింది. అందులో ప్రయాణిస్తున్న మొత్తం 74 మంది దుర్మరణం చెందారు. ఈ సైనిక రవాణా విమానం(%ఞూ%-76)లో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు, తొమ్మిది మంది సిబ్బంది ఉన్నారని రష్యా వెల్లడించింది. ఉక్రెయిన్ సమీపంలోని బెల్గోరాడ్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీనికి గల కారణాలను గుర్తించేందుకు స్పెషల్ మిలిటరీ కమిషన్ ఘటనా స్థలానికి బయలుదేరింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. ప్రమాదానికి ముందు విమానం అదుపుతప్పి వేగంగా కిందికి పడిపోతున్నట్లు కనిపిస్తోంది. తర్వాత ఇది నివాసప్రాంతాల వద్ద నేలను తాకింది. దాంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఖైదీల మార్పిడిలో భాగంగా ఉక్రెయిన్ ఖైదీలను బెల్గోరాడ్ ప్రాంతానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని రష్యా అధికారులు తెలిపారు. ఆ విమానాన్ని తమ రక్షణబలగాలు కూల్చివేసినట్లు ఉక్రెయిన్‌లోని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. అందులో రష్యా క్షిపణులను తరలిస్తోందని, యుద్ధ ఖైదీలను కాదని పేర్కొన్నాయి. కానీ రష్యా మాత్రం అందులో ఉన్నది యుద్ధ ఖైదీలేనని చెప్తోంది.



దీనిపై రష్యా పార్లమెంట్ స్పీకర్ మాట్లాడుతూ.. 'సొంత సైనికులు వెళ్తున్న విమానాన్ని వారు కూల్చివేశారు. మానవతా మిషన్‌లో భాగమైన మా పైలట్లు దానిలో ఉన్నారు' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇక ఈ సైనిక రవాణా విమానం(%ఞూ%-76)లో బలగాలు, సరకులు, సైనిక సాధనాలను తరలించే వీలుంది. ఈతరహా విమానాలు భారత వైమానిక దళంలో కూడా సేవలు అందిస్తున్నాయి.

# స్వార్థం పతన హేతువు !

తిరుమల,జనవరి24: స్వార్థం ఎంతటికైనా పురిగొల్పుతుంది. మానవుడిలో పశుప్రవృత్తి కనిపిస్తుంది. మృగంగా తయారు చేస్తుంది. మానవజీవన పురోగతికి, ఉత్తమ సమాజ నిర్మాణానికి స్వార్థ గుణం పెద్ద అవరోధం. ఏ విధమైన వికాసం జరగడానికైనా ముఖ్యమైన అడ్డంకి కాగలదు. ఆస్తి కోసం తల్లిదండ్రులను, అన్నదమ్ములను కడతేర్చేలా చేస్తుంది. తనకు మాత్రమే అన్న ధోరణి వాంఛనీయం కాదు. ఎవరికైనా కొంత వరకూ స్వార్థం ఉండవచ్చు. ఆ స్వార్థం వారికి కొంతవరకు ఉపయోగపడచ్చు. కానీ.. ఆ గుణం ఎక్కడ శ్రుతి మించుతుందో అక్కడ మానవసంబంధాలు, మానవవిలువలు విధ్వంసానికి గురవుతాయి. భాగవతంలో కంసుని విషయంలో ఇదే జరిగింది. సోదరి దేవకీదేవిని, వసుదేవుని వారి వివాహానంతరం తానే సారథిగా మారి రథంలో తీసుకెళ్తుండగా.. అశరీరవాణి మాటలు విన్న కంసుడు తన సోదరిని, వసుదేవుని సంహరించే ప్రయత్నం చేశాడు. చివరకు వారి వినతి కారణంగా బంధించాడు. తాను పూర్వం కాలనేమినని, తనను విష్ణువు సంహరించాడని తెలుసుకున్న కంసుడు విష్ణుద్వేషంతోనే తన జీవితాన్ని గడిపాడు. కన్న తండ్రినే కారాగారంలో బంధించి శూరసేన రాజ్యపాలన మొదలుపెట్టాడు. తాను మాత్రమే రాజుకావాలన్న స్వార్థం బాంధవ్యాన్ని కూడా విస్మరించేలా చేసింది. మిక్కిలి స్వార్థబుద్ధితో తమ తల్లిదండ్రులను, సోదరులను, ఒక్కోసారి పుత్రులను, అవసరమైతే స్నేహితులను, సఖీజనాన్ని కూడా వధించడానికి వెనకాడరు. అదే విషయాన్ని పోతన మహాకవి భాగవతలో వివరించారు. కేవలం తన స్వార్థం కోసం ఆత్మీయులను కూడా చంపాలన్న యోచన ఎంత అమానుషమో భాగవతం చెబుతుంది. పరమ స్వార్థపరుడు కనుకనే కంసుడు యదువంశీయులతో వైరం పెంచుకొని ఇతర రాక్షస రాజులు, బాణుడు, భౌముడు, జరాసంధుడు మొదలైన వారి సాయంతో వారితో కయ్యం కొనసాగిస్తూ వచ్చాడు. శ్రీమహావిష్ణువే
మరోచోట పుట్టి పెరుగుతున్నాడన్న సమాచారం తెలియగానే.. ప్రలంబుడు, బకుడు, చాణూరుడు, తృణావర్తుడు, అఘాసురుడు, ముష్టికుడు, అరిషుడు, ద్వివిదుడు, పూతన, కేశి, ధేనుకుడు మొదలైనవారిని ప్రయోగించడం అతనిలోని క్రూరత్వానికి పరాకాష్ట. అతడి స్వార్థమే అతడి సర్వనాశనానికి దారి తీసింది.

# భారతరత్న అవార్డుల్లో రాజకీయం

## పదేళ్లుగా పివిని విస్మరిస్తున్న బిజెపిఠాకూర్‌కు భారతరత్నతో మరోమారు చర్చ

న్యూఢిల్లీ,జనవరి24: భారతదేశ ఆర్థిక స్థితిగతులను అనూహ్యంగా మార్చి పారిశ్రామిక ప్రగతికి గేట్లు తెరిచిన ఆర్థిక సంస్కర్త దివంగత పివి నరసింహారావు. మునిగిపోతున్న భారత ఆర్థిక స్థితిగతులను చక్కదిద్దిన అభినవ చాణక్యుడు ఆయన. అందుకే దేశం ఇవాళ విదేశాలతో పోటీ పడేలా చేయడం తన దూరదృష్టితో నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన మరణంతో దేశం గొప్ప మేధావిని కోల్పోయింది. ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకు న్నప్పుడు పివికి ముందు పివి తరవాత అన్న లెక్కలు వేసుకునే స్థితి చెప్పుకోక తప్పదు. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వాలు కలిగినవారు బహు అరుదుగా ఉంటారని పివి తనరాజకీయ జీవితంలో నిరూపించారు. అలాగే పదవుల కోసం వెంపర్లాడుతున్న నేటి రాజకీయాల్లో పదవులు వాటంతటవే వెతుక్కుంటూ రావడం...వాటికి వన్నె తేవడం కూడా బహు అరుదు. ఓ మహాను భావుడు రాకుంటే భారత ఆర్థికస్థితి ఏమయ్యేదో అన్న ఆలోచన లేకుండా అలాంటి మహానుభావుడు పివి రూపంలో భారతదేశానికి సాక్షాత్కరించడం కూడా దేశం చేసుకున్న అదృష్టంగా చూడాలి. కానీ అంతటి మహోన్నతుడిని గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. పదేళ్ల కాంగ్రెస్ యూపిఎ ప్రభుత్వంలో పివిని పూర్తిగా విస్మరించారు. అంతేకాదు అవమానించారు. తరవాత వచ్చిన మోడీ ప్రభుత్వం కూడా పివిని విస్మరించింది. ఆయనకు భారతరత్నను ప్రకటించకుండా ఇంకా అవమానిస్తూనే ఉన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. తాజాగా దివంగత నేత, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్ (1924-1988)ను దేశ అత్యున్నత పురష్కారం భారతరత్న వరించింది. కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడంలో ఎవ్వరికీ అభ్యంతరం లేదు. కానీ దేశాన్ని ఆర్థికంగా విముక్తం చేసిన అపరచాణక్యుడిగా పేరు గడించిన పివిని విస్మరించడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇకపోతే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం కర్పూరీ ఠాకూర్ చేసిన కృషికి గుర్తుగా ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ఆయన శత జయంతి వేళ దేశ అత్యున్నత పురస్కారానికి ఆయనను ఎంపిక చేస్తూ రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. బీహార్‌లో కులగణన వ్యవహారం తెరపైకి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పకతప్పదు. 1970వ దశకంలో రెండుసార్లు బీహార్ సీఎంగా పనిచేసిన కర్పూరీ ఠాకూర్.. జన నాయక్ గా గుర్తింపుపొందారు. రాజకీయంగా అగ్రకులాలు ఆధిపత్యం వహించే బీహార్‌లో ఓబీసీల రాజకీయాలకు ఆయన నాంది పలికారు. మొదటిసారిగా రెండుసార్లు ముఖ్యమంత్రి అయిన కాంగ్రెస్ యేతర సోషలిస్టు నాయకుడు కూడా కర్పూరి ఠాకూరే కావడం విశేషం. భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న గ్రహీతల్లో ఠాకూర్ 49వ వ్యక్తి. చివరిసారిగా కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి, దివంగత ప్రణబ్ ముఖర్జీకి 2019లో ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ప్రణబ్ కూడా పివి మంత్రివర్గంలో పనిచేసిన మంత్రేనని గుర్తించాలి. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి, సమానత్వం, సాధికారత కోసం కర్పూరి ఠాకూర్ తిరుగులేని నిబద్ధతతో పనిచేశారని ప్రధాని మోదీ కొనియాడారు.

# విచారణకు హాజరైన ఎన్ఆర్ఐ యశస్వి..

### సీఐడీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత




గుంటూరు: గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. తెదేపా ఎన్ఆర్ఐ కార్యకర్త బొద్దులూరి యశస్వి ( విచారణ దృష్ట్యా తెలుగు యువత కార్యకర్తలు సీఐడీ కార్యాలయం వద్దకు భారీగా చేరుకున్నారు. విచారణ పేరుతో యశస్విని వేధిస్తున్నారని ఆందోళనకు దిగారు. కనీసం భోజనం ఇచ్చేందుకూ అనుమతించడం లేదని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో.. అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆందోళనకారులను పోలీసులు హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్‌కు (%ూ ఝుస్త్రుఅ%) వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు యష్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వృత్తి రీత్యా యష్ అమెరికాలో ఉన్నారు. గతేడాది డిసెంబర్ 23న తల్లి ఆరోగ్యం బాగాలేదని భారత్‌కు రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో సీఐడీ అధికారులు అరెస్టు చేసి గుంటూరుకు తరలించారు. నాలుగు గంటల తర్వాత 41ఏ నోటీసు ఇచ్చి విడిచిపెట్టారు.